క్లుప్తంగా

క్యాన్సర్ ఆస్పత్రి సందర్శన



నిజామాబాద్ సిటీ : రూరల్ మండలం మాధవనగర్ శివారు ప్రాంతంలో ఉన్న ఇందూర్ క్యాన్సర్ ఆస్పత్రిని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి సందర్శించారు. శనివారం క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కార్యదర్శి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్యాన్సర్ రకాలు, క్యాన్సర్‌ను గుర్తించే విధానాన్ని వైద్యులు జడ్జికి వివరించారు. అనంతరం జడ్జి క్యాన్సర్ బారినపడ్డ వారికి పండ్లు పంపిణీ చేశారు. ఇందూర్ ఆస్పత్రి సెంటర్ వైద్యులు ప్రద్యుమ్న రెడ్డి, కార్తిక్, వైద్య సిబ్బంది, క్యాన్సర్ రోగులు, డీఎల్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని కంజర్ గ్రామంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు శనివారం రెండోరోజు కొనసాగాయి. ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 6.30 గంటల వరకు పుణ్యావచనం, వాస్తు నవగ్రహ పూజ, యజ్ఞం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఆదివారం మాఘ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నారు. దేవాలయ కమిటీ సభ్యులు ప్రవీణ్‌రెడ్డి, సాయిరెడ్డి, గంగారెడ్డి, మోహన్ రెడ్డి, శ్రీకాంత్, సుధాకర్‌రెడ్డి, రామ్మోహన్, భాస్కర్‌రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

కళాతపస్వికి ఘననివాళి



నిజామాబాద్ నాగారం : తరతరాల సంస్కృతి సంప్రదాయాలను సంరక్షిస్తు, తెలుగుజాతికి ఒక ఒరవడిని అందించిన కళాతపస్వి కె.విశ్వనాథ్ మృతికి శనివారం తెలుగు వెలుగు సాంస్కృతిక సమాఖ్య, రాగమాలిక, కళావేదిక సంయుక్తంగా సీతారాంనగర్ కాలనీలో సమాఖ్య కార్యాలయంలో కె.విశ్వనాథ్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళుర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్‌రావు, ప్రముఖ న్యాయవాది రాజ్‌కుమార్ సుబేదార్, వి.పి.చందన్‌రావు, అష్టావధాని డా.గణపతి ఆశోకశర్మ, దారం గంగాధర్, రాంబత్రి గంగాధర్, మచ్చ రవీందర్, రిటైర్డ్ ప్రొఫెసర్ దయానంద్, నీలి రామచందర్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పనుల పరిశీలన



మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని సింగంపల్లి, బాడ్సి గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు–మన బడి పనులను ఎంపీడీవో లింగం నాయక్ శనివారం పరిశీలించారు. ఇప్పటికే పెయింట్ వర్క్స్ పూర్తి కాగా, గార్డెన్ రెయిలింగ్ పనులు కొనసాగుతున్నాయని ఎంపీడీవో తెలిపారు. ఆయన వెంట హెచ్ఎంలు ఉన్నారు.

పశువులను కాపాడుకోవాలి

సిరికొండ : పాడి రైతులు తమ పశువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. మండల కేంద్రంలో నాలుగు నుంచి ఎనిమిది నెలల వయసున్న దూడలకు వ్యాధులు రాకుండా బ్రుసెల్లాసిస్ వ్యాక్సిన్‌ను వేశారు. పశువులకు పరీక్షలు చేసి మందులిచ్చారు. సర్పంచ్ రాజారెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

'ఉపాధి'కి నిధులు పెంచాలి

సిరికొండ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి బడ్జెట్‌లో నిధులు పెంచి ప్రతి కార్మికుడికి 200 రోజుల పని దినాలు కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.రామకృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ఎదుట శనివారం ధర్నా చేశారు. జిల్లా సహాయ కార్యదర్శి సాయారెడ్డి తదితరులున్నారు.

కోటి సంతకాలను సేకరిస్తాం

నిజామాబాద్‌నాగారం : బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నుంచి బీసీ గణనపై కోటి సంతకాల సేకరణ చేస్తున్నట్లు అర్బన్ నియోజక వర్గ ఇంచార్జి నీరడి లక్ష్మణ్ పేర్కొన్నారు. శనివారం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మాట్లాడారు. అర్బన్‌లో ఆదివారం నుంచి కోటి సంతకాల సేకరణ నెహ్రూ పార్క్ నుంచి ప్రారంభిస్తామన్నారు.

ఇరుకు రోడ్డుతో ఇబ్బందులెన్నో..

- గోల్‌హన్మాన్ రోడ్డుపై ట్రాఫిక్ కష్టాలు
- దారి వెడల్పు లేక ఇబ్బందులు
- అవస్థలు పడుతున్న వాహనాదారులు



ఇరుకుగా మారిన గోల్ హన్మాన్ నుంచి వీక్లీ బజార్‌కు వెళ్లే దారి

నిజామాబాద్ నాగారం : నగరంలోని గోల్ హన్మాన్ నుంచి వీక్లీమార్కెట్‌కు వెళ్లే దారిలో ప్రతినిత్యం ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. అసలే ఇరుకైనా రోడ్డు.. ఈ రోడ్డుమీదుగానే కార్లు, స్కూల్ బస్సులు ఇతర వాహనాలు వెళ్తుండడంతో ఇతర వాహనదారులకు తీవ్రమైన ఇబ్బంది ఏర్పడుతోంది. కేవలం 18 ఫీట్ల రోడ్డు ఉండడంతో ప్రతినిత్యం వాహనాదారులు, పాదచారులు రాకపోకలు సాగించడానికి నానా తంటాలు పడుతున్నారు.

పరిస్థితి ఇలా..

నగరంలోని వీక్లీమార్కెట్ (తిరుమల థియేటర్ చౌరస్తా) నుంచి గోల్‌హన్మాన్‌కు వెళ్లే రహదారి దూరం కేవలం 100 మీటర్ల లోపు మాత్రమే ఉంటుంది. అయితే ఈ రోడ్డు అత్యంత ఇరుకుగా ఉంటుంది. 100 మీటర్ల దూరం ప్రయాణం చేయడానికి రెండు నుంచి 5 నిమిషాలు చాలు. అలాంటిది 15 నిమిషాలపైనే పడుతుందని వాహనాదారులు ఆవేదన చెందుతున్నారు. వీక్లి మార్కెట్ నుంచి చీర్ హనుమాన్ మీదుగా గోల్‌హనుమాన్, బడాబజార్, గాజుల పేట్‌తో పాటు, జెండాబాలాజీ ఆలయం ఉంది. దీంతో ఈ రోడ్డు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు రద్దీగా ఉంటుంది. వీక్లీమార్కెట్ చౌరస్తాలో రోడ్డు మీదే కూరగాయలు అమ్మడంతో ట్రాఫిక్‌కు మరింత అంతరాయం ఏర్పడుతుంది. ఏళ్ల తరబడిగా ఈ సమస్య మరింత పెరుగుతూనే ఉంది.

గతంలో వెడల్పునకు ప్రణాళిక

గతంలో మున్సిపల్ శాఖకు సంబంధించిన అధికారులు ఈ రోడ్డు వెడల్పు చేయడానికి ప్రణాళికలు రూపొందించారు. ఈ ప్రాంతంలో రోడ్డుకు కొలతలు కూడా వేశారు. ఈ రోడ్డుకు ఇరువైపులా వెడల్పులు చేయడానికి మార్కింగ్ పెట్టారు. ఆ తర్వాత వదిలేశారు. అధికారులు రోడ్డు వెడల్పు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

ఇబ్బందులు వస్తున్నాయి..



రోడ్డు చిన్నగా ఉండడంతో తరచుగా ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. అత్యవసర సమయంలో ఈ రోడ్డు మీదుగా వెళ్లాలంటే నరకం కనబడుతుంది. వాహనదారులే కాకుండా పాదచారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు.

–కృష్ణ, నగరవాసి

రోడ్డు వెడల్పు చేయాలి



గతంలో ఈ రోడ్డును వెడల్పు చేస్తామని చెప్పారు. ఇంత వరకు చేయలేదు. దీంతో సమస్య ఏళ్ల తరబడిగా అలాగే ఉంది. అధికారులు స్పందించి ఈ రోడ్డు వెడల్పు చేస్తే ట్రాఫిక్ సమస్య ఉండదు.

– కిశోర్, నగరవాసి

బీఆర్ఎస్ సభకు జిల్లా నాయకులు



నాందేడ్‌కు తరలివెళ్తున్న నాయకులు



ర్యాలీని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ విఠల్‌రావు

నిజామాబాద్‌నాగారం : మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగే బీఆర్ఎస్ భారీ బహిరంగసభకు శనివారం ఎమ్మెల్సీ కవిత ఆఫీస్ నుంచి బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. భారాస పార్టీ నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈగ గంగారెడ్డి, రాష్ట్ర నాయకులు రాం కిషన్ రావు, రెడ్కో మాజీ చైర్మన్ అలీం ఖాన్, నుడ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, భారాస పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు సుధాం రవిచందర్, నుడా డైరెక్టర్ అక్తర్ ఖాన్, మాక్లూర్ సర్పంచ్ అశోక్ రావు, నందిగాం సర్పంచ్ కిషన్ రావు, మాజీ సర్పంచులు నాయకులు తదితరులున్నారు.

సైకిల్ ర్యాలీ ప్రారంభం

నిజామాబాద్‌నాగారం : నగరంలోని కేసీఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ సాహెబ్ ఆధ్వర్యంలో నాందేడ్‌లో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు వెళ్లే సైకిల్ ర్యాలీని జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు శనివారం ప్రారంభించారు. కేసీఆర్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు రమణారావు, మాణిక్యేశ్వర్ రావు, నీలంరెడ్డి, చిన్న రాజేశ్వర్, మనోహర్ రావు, నాగారావు, జీవన్‌రావు పాల్గొన్నారు.

20న జరిగే మహాధర్నాను సక్సెస్ చేయాలి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

ఖలీల్‌వాడి : ఈనెల 20న చలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నాను సక్సెస్ చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు వేల్పూర్ భూమయ్య అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోటగల్లీలోని ఎన్ఆర్‌భవన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నాయక్‌వాడి నర్సయ్యతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. 2006 అటవీ హక్కుల చట్టాన్ని ప్రభుత్వం నీరుగాస్తుందన్నారు. ప్రజలకు తమ భూములకు హక్కుపత్రాలు ఇవ్వాల్సింది పోయి 8 ఏళ్ల నుంచి పట్టాలు ఇవ్వలేదన్నారు. ఎన్నికల ఎత్తుగడలో భాగంగా పోడు సాగు భూముల నుంచి దరఖాస్తులు తీసుకోని ఫిబ్రవరిలో పట్టాలిస్తామని చెబుతుందని కాని ఎక్కడ ప్రారంభించలేదన్నారు. ఈనెల 6,7 తేదీల్లో మండలాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నాలు, 13న జిల్లా కేంద్రంలో ధర్నా, 20న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని ఇందిరా పార్క్‌లో మహాధర్నా కార్యక్రమలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గు చిన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, దేవస్వామి, సాయిలు, గంగాధర్ బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సక్సెస్ చేయాలి



పాలకవర్గాన్ని సన్మానిస్తున్న సర్పంచ్ క్యాతం రవి

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండల కేంద్రంలోని మోపాల్ జీపీలో మార్చి 1 నుంచి ప్రారంభం కానున్న కంటివెలుగు కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని తీర్మానించామని సర్పంచి క్యాతం రవి కోరారు. ఈ మేరకు శనివారం జీపీలో సర్పంచ్ అధ్యక్షతన సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామ సిబ్బందికి సబ్బులు, నూనెలు ఇస్తున్నామని, త్వరలోనే కొత్త గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. గ్రామంలోని అన్ని వార్డుల్లో పరిసరాల పరిశుభ్రత, మురుగు కాల్వల శుభ్రం, తదితర పనులు చేపడుతున్నామన్నారు. నర్సరీల నిర్వహణపై ప్రత్యేక దృష్టిసారించామని, క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామన్నారు. అంతకుముందు పాలకవర్గం ఏర్పడి నాలుగేళ్లు పూర్తికావడంతో వార్డుసభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పి మధుసూదన్‌రెడ్డి, ఉపసర్పంచి ద్యాప రవికుమార్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

మేయర్ దంపతుల ప్రత్యేక పూజలు



నిజామాబాద్ నాగారం : ఎడపల్లి మండలంలోని జానకంపేట లక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున శనివారం మేయర్ దండు నీతూ కిరణ్ శేఖర్ దంపతులు ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

రామాలయానికి రామచంద్ర స్వామీజీ



ఇందల్వాయి : పురాతనమైన ఇందల్వాయి రామాలయానికి శ్రీమాన్ పరమహంస విల్లిపుత్తూర్ రామచంద్ర స్వామీజీ శనివారం వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామచంద్ర స్వామిజీకి ఆలయ అర్చకులు కందాై గోపాలాచారి, సర్పంచ్ సత్తెమ్మ, ఎంపీటీసీ సుధాకర్, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వగతం పలికారు.

వైభవంగా శ్రీలక్ష్మీనర్సింహా స్వామి కల్యాణం



జక్రాన్‌పల్లి : మండలంలోని కొలిప్యాక్‌లో శ్రీ ఆనంద నందగిరి లక్ష్మీ నర్సింహా స్వామి కల్యాణోత్సవాన్ని శనివారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ సభ్యురాలు పాట్కురి తనుజారెడ్డి, మాజీ ఎంపీపీ దీకొండ హరిత, ఎంఈవో శ్రీనివాస్‌లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుడు దండాల మోహన్ శర్మ వేద మంత్రోచ్చరణల మధ్య స్వామి వారి కల్యాణాన్ని కన్నుల పండుగగా జరిపారు. కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మూర్ గంగు బాలయ్య, మాజీ ఎంపీపీ దీకొండ హరిత, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, రవి, గ్రామాభివృద్ధి కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు సంతాన ప్రాప్తి దివ్యౌషధం వితరణ

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : మండలంలోని నర్సింగ్‌పల్లిలోగల ఇందూరు తిరుమల క్షేత్రంలో మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో సంతాన ప్రాప్తి దివ్యౌషధం వితరణ చేయనున్నట్లు ఆలయ ప్రధాన సేవకులు నర్సింహారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఔషధం తీసుకునే వారు జంటగా రావాలని, ఎవరి టోకెన్లు వారే వచ్చి తీసుకోవాలని, జంటలను మాత్రమే ఆలయంలోకి అనుమతిస్తా మన్నారు. ఏడాదిలో ఒక్కరోజు మాత్రమే ఇచ్చే సంతాన ప్రాప్తి దివ్యౌషధాన్ని పొందాలని నర్సింహారెడ్డి కోరారు.

నేడు సత్యనారాయణ స్వామి వ్రతాలు

నిజామాబాద్ సిటీ : నేడు మాఘశుద్ధ పౌర్ణమి పురస్కరించుకుని నగరంలోని పలు ఆలయాలల్లో సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుగనున్నాయి. నగరంలోని గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రం, పాంగ్రా బోర్గాం(పి) వద్ద సత్యనారాయణ స్వామి ఆలయాల్లో వ్రతాలు జరుగనున్నాయి. అలాగే స్థానిక శివాజీ నగర్ ఐటీఐ మైదానంలో సుదర్శన నారసింహ మహాయజ్ఞం కార్యక్రమం జరుగనుంది.

పార్టీని బలోపేతం చేయాలి



సిరికొండ : మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాలం రాజు సూచించారు. మండల కేంద్రంలో పార్టీ బూత్ అధ్యక్షులు, వివిధ మోర్చా అధ్యక్షులు, కార్యదర్శులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జీలతో సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు. సమావేశంలో పార్టీ అసెంబ్లీ నియోజక వర్గ కన్వీనర్ పద్మారెడ్డి, మండలాధ్యక్షుడు రాజేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులను విస్మరిస్తున్నారు

ఖలీల్‌వాడి : రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్దన్ ఆన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, జాయింట్ కలెక్టర్ చంద్రశేఖర్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్యాల గోవర్దన్, ఆటో డ్రైవర్స్ జిల్లా అధ్యక్షులు కటారి రాములు మాట్లాడుతూ రవాణా రంగంపై ఆధారపడి వేలాది మంది కార్మికులు ఉన్నారన్నారు. ఈనెల 7న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ముజీబ్, జమీల్, షేక్ మునీర్, ఇమ్రాన్, సయ్యద్ అజ్జు, అశ్వక్ తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరగా పూర్తి చేయాలి



సిరికొండ : ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మన ఊరు మన బడి పనులను త్వరితగతిన పూర్తి చే యాలని మండల ప్రత్యేకాధికారి, డీసీవో సింహా చలం ఆదేశించారు. మండలంలోని గడ్కోల్, తూంపల్లి, కొండాపూర్, ముషీర్‌నగర్, హుస్సేన్‌నగర్ గ్రా మాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు మన బడి పనులను ఆయన తనిఖీ చేశారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, సర్పంచ్‌లు ఉన్నారు.

జీపీ కార్మికులకు కనీస వేతనాలివ్వాలి

సిరికొండ : గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వే తనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బాలయ్య డిమాండ్ చేశారు. జక్రాన్‌పల్లిలో నేడు తెలంగాణ ప్రగతిశీల జీపీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభను సక్సెస్ చేయాలని కోరారు. మండలంలోని కొండూర్ గ్రామంలో జీపీ కార్మికులతో కలిసి సభ కరపత్రాలను ఆయన శనివారం ఆవిష్కరించారు. భూమేష్, రామాంజనేయులు, సంజీవ్ తదితరులున్నారు.

డీసీపీ అరవింద్ బాబుకు వీడ్కోలు



ఖలీల్‌వాడి : నగరంలో విధుల నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అరవింద్‌బాబుకు బదిలీ అయిన సందర్భంగా శనివారం రాత్రి వీడ్కోలు కార్యక్రమాన్ని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో నిర్వహించారు. సందర్భంగా సీపీ నాగరాజు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ విభాగం) బి. చంద్ర శేఖర్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్. ప్రతిమారాజ్, అదనపు డీసీపీ ఏఆర్ గిరిరాజు, నిజామాబాద్, బోధన్, స్పె షల్ బ్రాంచ్, ట్రాఫిక్, ఏసీపీలు,సీఐలు హాజరయ్యారు.

మొహినొద్దీన్ విగ్రహం ఏర్పాటు చేయాలి

ఖలీల్‌వాడి : ట్యాంక్ బండ్‌పై కామ్రేడ్ ముగ్దం మొహినోద్దీన్ విగ్రహం ఏర్పాటు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ ఆన్నారు. శనివారం ముగ్దం మోహినోద్దీన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉర్దూ కవిత్వం ద్వారా ప్రజలను చైతన్యం చేసినట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,650	వెండి (కిలో)	71,100
22 క్యారెట్స్	54,066		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నీసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	20	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	40	గోరు చిక్కుడు	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్–1– రైటర్ పద్మభూష,10.40 పఠాన్ (హిందీ)– 1.25,4.20,7.20,10.15
స్క్రీన్–2– మైఖేల్ –10.35
బుట్టబొమ్మ–1.45,7.45
రైటర్ పద్మభూషణ్– 4.45,10.25
స్క్రీన్–3– మైఖేల్– 1.35,7.35,10.30
వాల్తేరు వీరయ్య–4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్–1 –పఠాన్ – (హిందీ),12.45 3.30,6.15,10.00
స్క్రీన్–2 రైటర్ పద్మభూష,10.05
వాల్తేరు వీరయ్య,12.45,7.20
పఠాన్–(హిందీ),4.05 10.40
స్క్రీన్–3–వాల్తేరు వీరయ్య–10.15
మైఖేల్–1.35
రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెం –4.50
బుట్టబొమ్మ–7.50
రైటర్ పద్మభూషణ్–10.30
స్క్రీన్–4– బుట్టబొమ్మ–11.05,1.45
ప్రేమదేశం–4.25
రైటప్ పద్మభూషణ్–7.40
మైఖేల్–10.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	సువర్ణ సుందరి
విజయ్	మైఖేల్

పన్నుల వసూళ్లకు ప్రత్యేక బృందాలు



రశీదు అందజేస్తున్న ఎంపీవో కిషన్‌రావు

డిచ్‌పల్లి : పన్నుల వసూళ్ల కోసం మండలంలో పంచాయతీ కార్యదర్శులతో ఏడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు డిచ్‌పల్లి ఎంపీవో నిట్టు కిషన్‌రావు తెలిపారు. టీమ్ లీడర్లుగా వినయ్ (డిచ్‌పల్లి ఖిల్లా గ్రామం), రాజలింగం (ధర్మారం(బి)), నాగరాజు (సుద్దపల్లి), జయశ్రీ (నడిపల్లి తండ), నరేష్ (మిట్టాపల్లి), శ్రీనివాస్ (నర్సింగ్‌పూర్), నగేష్ (కొరట్‌పల్లి) లను నియమించినట్లు తెలిపారు. డిచ్‌పల్లి మండలంలో పన్ను వసూళ్ల లక్ష్యం రూ.కోటి 90 లక్షల 45వేలు ఉండగా ఇప్పటి వరకు 55 శాతం పన్ను వసూలైనట్లు తెలిపారు. శనివారం రూ.2లక్షల 15 వేల 450 లు వసూలైనట్లు ఎంపీవో కిషన్‌రావు తెలిపారు. మార్చి 15 లోగా వంద శాతం పన్ను వసూలు లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు.

రోటరీ క్లబ్ సమావేశాలకు జిల్లా ప్రతినిధులు



నిజామాబాద్ సిటీ : రోటరీ జిల్లా 3150 ఆధ్వర్యంలో గుంటూర్ జిల్లాలో రోటరీ వార్షిక సమావేశం జరిగింది. గుంటూర్‌లో 4, 5 తేదీల్లో వార్షిక సమావేశం రోటరీ జిల్లా 3150 గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరుగనున్నాయి. సమావేశానికి జిల్లా రోటరీ క్లబ్ అధ్యక్షుడు సతీష్ సాహు, గౌతమ్, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు తరలివెళ్లారు.

రాష్ట్ర మహాసభలను సక్సెస్ చేయాలి

జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో ఈనెల 5న ప్రగతి శీల పంచాయతీ వర్కర్స్ యూనియన్ మహా సభలను విజయవంతం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు కోరారు. శనివారం మాట్లాడారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు సుంకరి శ్రీనివాస్, జక్రాన్‌పల్లి మండల అధ్యక్షుడు సొప్పరి గంగాధర్, ప్రధాన కార్యదర్శి భానుచందర్ పాల్గొన్నారు.

మైనారిటీలకు చెక్కుల పంపిణీ



జక్రాన్‌పల్లి : మండలంలోని బ్రాహ్మణ్‌పల్లి మజీద్ కమిటీ సభ్యులకు రంజాన్ నెల ఇఫ్తార్ పార్టీ చెక్కుల ను తహసీల్దార్ మల్లేశ్ శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ్‌పల్లి ఎంపీటీసీ సభ్యుడు పోతే రాజు, మండల కోఆప్షన్ సభ్యుడు అక్బర్‌ఖాన్, నాయకులు కుంచా ల రాజు, జితేందర్‌నాయక్, సూర్యసురేష్ పాల్గొన్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సిరికొండ : విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకోవాలని ధర్పల్లి సీఐ సైదా సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సునీతపై విద్యార్థులు ఆరోపణలు చేయడంతో వివిధ అంశాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతు సెల్ ఫోన్‌ను ఎక్కువగా వాడవద్దని, సోషల్ మీడియాలో వచ్చే సందేశాల పట్ల స్పందించవద్దని తెలిపారు. ఎస్సై నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్యలేవి..?



ఖలీల్‌వాడి : డిచ్‌పల్లి మండలంలోని బర్ధిపూర్ శివారులోని మైనార్టీ గురుకుల పాఠశాలలో విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలని కాంగ్రెస్ నేత కైసర్, కుటుంబసభ్యులు కలిసి మైనార్టీ వేల్ఫేర్ అధికారికి రతన్‌నాయక్‌కు వినతి పత్రం అందజేశారు. శనివారం ప్రిన్సిపాల్ జలీల్‌హైమద్, వార్డెన్ ఖలీలోద్దీన్ లపై చర్యలు తీసుకోవాలని ఉమ్మడి జిల్లా ఆర్సీవో బషీర్, విజిలెన్స్ అధికారులకు వినతి పత్రం అందించారు. మృతుని తల్లికి ప్రభుత్వ ఉద్యోగం ఇ వ్వాలని ఆలాగే రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని కాంగ్రెస్ నేత కైసర్ డిమాండ్ చేశారు. మైనార్టీ రాష్ట్ర అసిస్టెంట్ డైరెక్టర్ లియాఖత్ ఆలీకి ఫోన్‌లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు.